# కథ కాని కథ!

రచన :—
టి. కె. రాజగోపాల్

"హల్లో! ఏమిటి ఆలోచిస్తున్నారు? కరిగించిన వెండిని, పాదరసాన్ని సూర్యుడు 'హుసేన్ సాగర్'లో వేస్తుంటే హుసేన్ సాగర్ నీళ్లు 'అవి మాకు వద్దు' అని పై పైకి ఎందుకు తోసేస్తున్నాయో?' అనా?"

పెదాలకు మోటుగా లిఫ్‌స్టిక్ పూసుకుని అత్యాధునికంగా తయారయ్యా— మనుకుని విలాసంగా వ్యానిటీ బ్యాగ్‌లను అటూఇటూ వూపుకుంటూ పోతున్న మగువలనుగానీ, రయ్యిమని దూసుకుపోతున్న స్కూటర్లనుగానీ, వాటిని నడిపే పురుషులను తమ గుండెలకు గట్టిగా అదిమేసుకుంటున్న (నడి రోడ్డుపైనే!) లలనాముఖాలనుగానీ- అటు రోడ్డుమీదనున్న రద్దీనిగానీ —ఇటు ఎదురుగా తళతళా మెరుస్తున్న హుసేన్‌సాగర్ నీటినిగానీ ఏమాత్రము గమనించకుండా 'ఆ విషయమే' తీవ్రంగా ఆలోచిస్తూ కూర్చున్న గోపాల్ దేవ్ వులిక్కిపడ్డాడు!

ఎదురుగా నవ్వుతు నిల్చున్న నిర్మల!!

"ఎక్కడుంది వెండి...?"

కిల కిలా నవ్వింది నిర్మల. 'అసలలా హాయిగా, నిండుగా, అందంగా నవ్వుతుందనేగా తను నిర్మలను ప్రేమించింది' అనుకున్నాడు గోపాల్ దేవ్. నవ్వుతూనే తను మొదట అన్న మాటలను చెప్పింది నిర్మల ఇద్దరు గలగలా నవ్వుకున్నారు

కాస్సేపయ్యాక నిర్మల అడిగింది, అదేమిటి? నేను రాకముందు అంత సుదీర్ఘంగా ఆలోచిస్తున్నారు?

గోపాల్ దేవ్ ముఖంలోని నవ్వు ఎగిరిపోయింది!

గంభీరంగా అన్నాడు, "నిన్న మన విషయం అమ్మద్వారా నాన్నకు చెప్పించాను"

"ఏమైంది? కాయా—పండా??" ఆతృతగా అడిగింది నిర్మల.

"అదే...ఆ విషయమే నీకెలా చెప్పాలా అని ఆలోచిస్తున్నాను. నువ్వు పూర్తిగా విని నన్ను అర్థం చేసుకుంటావని ఆశిస్తాను ..." అంటూ చెప్పసాగేడు గోపాల్ దేవ్, "ఇవాళ ప్రొద్దున అమ్మ నాన్నతో 'మన' విషయము చెప్పగానే నాన్నగారు 'వాడు మన మతం పిల్లని...ఏ జాతిదైనా సరే చేసుకుంటానంటే నేనడ్డుపెట్టను.'

"నిజంగా అలాగన్నారా! నేనెంత అదృష్టవంతురాలిని, మన మతాలు ఒకటేనైనా కులాలు వేరని మన వివాహానికి వారంగీకరించరనుకున్నాను..." అని సంతోషంతో అంది నిర్మల. గోపాల్ దేవ్ బాధతో నుదురుకొట్టుకున్నాడు, "నువ్వు పూర్తిగా విను నీరూ ...నాన్నగారు అంతటితో ఆగలేదు. మన వివాహానికి ఒక షరతు పెట్టారు..."

"షరతా? ఏమిటది??" నిర్మల అడక్కుండా ఆగలేక పోయింది. "నేను మన మతంలోని ఏపిల్లనైనా చేసుకోవచ్చుటగానీ—ఆ పిల్ల పదిహేనువేల రూపాయలతో అత్తింటికి రావాలట..." నిర్మల సంతోషము నీటి బుడగలాగ తప్పున విరిగిపోయింది. పదిహేనువేలు! తన తండ్రి ఎక్కడినుండి తేగలడు?

ఇంతకు మునుపు 'సెవెన్‌స్టార్స్ సిండికేట్' వారు నిర్వహించిన అంతర్ కళాశాలల వక్తృత్వపు పోటీలో 'ఆడపిల్ల తండ్రి వద్దనుండి కట్నం గుంజడము ఎంతనీచమో యువకులు ఇప్పటికైనా మేల్కొని ఆడపిల్లకు అన్యాయము పోకుండా, వారిని కన్నెచెరనుండి కట్నం పేరనే విడిపించమని ఆవేశపూరితముగా ఉపన్యసించి ప్రథమ బహుమతిని పొందిన గోపాల్ దేవ్ ఇలా మాట్లాడుతున్నాడు! ఎంతవిచిత్రం!

(తరువాయి 12 పుటలో)

అందమైన అచ్చుపనులకు ఆర్డర్లు
ఇచ్చినయెడల సకాలములో
ప్రింటుచేసి ఇవ్వబడును.
PHONE : 43173
ఉదయా ప్రింటర్సు
సుల్తాన్ బజార్, హైద్రాబాద్

( ౮ వ పుట నుండి )

'ఔను! ఏదో రచయిత్రి అన్నట్టు ఈ కాలపు యువకులకు ప్రేమ కావాలి— వారి తండ్రులకు కట్నం డబ్బు పుట్టాలి ..'

"ఏం నీరూ! అప్పుడే నన్ను అసహ్యించుకుంటున్నావా?..." నీరూ మనసు కరిగిపోయింది. తడబడుతూ," అబ్బే...కాని... కాని మీ నాన్నగారు కూడ అందరి తండ్రుల వలె అంటుంటే..." అంది. గోపాల్ దేవ్ అందుకున్నాడు. నేనుకూడా అలాగే అన్నాను నీరూ 'నాన్నా! నా ఆదర్శాన్ని—కట్నం తీసికోకుండా పెళ్ళి చేసికోవాలని అంటున్న కలలను—భగ్నము చేస్తారా' అని కాని దానికాయన సమాధానము విన్నాక నా ఆవేశము చల్లారింది, నాన్నమాటలు కూడ కొంచెము సబబుగానే వున్నాయనిపించింది,"

"కొంచెము సబబేం ఖర్మ! ఆ మాటలు పూర్తిగా బావున్నాయి! కాబట్టి నేను అంత కట్నం తెచ్చే పిల్లనే పెళ్ళాడుతాను అనికూడా అనుకోండి. నాకేమీ అభ్యంతరం లేదు" వ్యంగ్యంగా అంది నిర్మల. గత మూడేళ్ళుగా తనతో 'ప్రేమించాను...కట్నం ప్రసక్తేలేదు. అందర్నీ ఒప్పిస్తాను...' అని అప్పుడప్పుడు 'దేవ్' అన్న మాటలు జ్ఞాపకమొచ్చాయి! తీరా సమయము రాగానే ఇదీ జవాబు!!

నిర్మల కళ్ళలో నీళ్ళు తిరిగాయి?

గోపాల్ దేవ్ అనునయంగా అన్నాడు, "నీవెంత బాధ పడుతున్నావో అంతకు రెట్టింపు బాధ నేనూ పడుతున్నాను నీరూ? కానీ నాన్నగారేమన్నారంటే నీవొక్కడివే నాకుంటే నీవు ఏపనిజేసినా నేను అడ్డుపడకపోయేవాడినే!... ఏ పగతులు పెట్టేవాడినికానేమో! కాని చూడు. నీ తరువాత నాకు పెళ్ళికెదిగిన ఇద్దరు కూతుళ్ళున్నారు. వాళ్ళకీ నీలా కట్నంలేని వాడు దొరకడం కష్టం. కాబట్టి వారికి మన కులంవారిని తేవాలంటే కనీసం చెరో పదివేలైనా గుమ్మరించాలి. నీకట్నం డబ్బు నాకు వద్దనేవాడినే! కాని మన ఆర్థికపరిస్థిని చూడు...నేను నీ చెల్లెళ్ళకు అంత కట్నమిచ్చి చేసే స్థితిలో వున్నానా... నీ ఆదర్శం వల్ల నువ్వు ఒక్క పరాయి పిల్లకు సుఖాన్నివ్వగలవు కాని నీ ఆదర్శాన్ని వదులుకునే పక్షంలో నీ చెల్లెళ్ళిద్దరి జీవితాల్లోను సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయి! ఐనా ఇంత పెద్దవాడి వయ్యావు— నీవే ఆలోచించి మన పరిస్థితి' అంటూ బోధించారు.

నీవే చెప్పు నీరూ ... నిన్ను ఇప్పుడు కట్నంలేకుండా చేసికుంటే ఆ తరువాత మన కళ్ళముందే ఇంట్లో పెళ్ళికెదిగిన ఇద్దరాడపిల్లలు మన ప్రాణానబడి వుసూరుమంటూ పెళ్ళయ్యే గీత లేకుండా దిగులుగా వుంటే మనము మనస్ఫూర్తిగా సుఖించ—గలమా?... మా ఆర్థిక పరిస్థితి నీకు తెలుసుగదా..."

"మరి మా ఆర్థిక స్థితి మాత్రం మీకు తెలియదా" నెమ్మదిగా అంది నిర్మల, "కట్నం డబ్బులు గుమ్మరించలేక నేగదా నా స్కాలరుషిప్పు మీద నన్ను మెడిసిన్ చదివిస్తున్నారు..."

"తెలుసు నీరూ! తెలుసు! అదే ఇంతసేపటినుండి ఆలోచిస్తున్నాను" "ఆలోచించేందుకేముంది. భారీ కట్నం తెచ్చే పిల్లనే వెతికి చేసుకోండి" నిర్లిప్తంగా అంది నిర్మల.

అదిరిపడ్డాడు గోపాల్ దేవ్ ! "నీకు మతిగాని పోలేదుగదా? నిన్ను నేనెలా వదులుకోను?... నాకు నువ్వూకావాలి—నా చెల్లెళ్ళ శ్రేయస్సూ కావాలి" అన్నాడు.

నిర్మల కతనిపై జాలి కలిగింది.

'కాని ఏమి లాభం? ఈ సమస్య అంత సులభముగా తీరేదికాదు' దా! తను మరీ మొండిపట్టుపడితే గోపాల్ దేవ్ తననే చేసుకుంటాడు... కాని... తనకు అతని చెల్లెళ్ళ వుసురు, అతని తల్లిదండ్రుల వుసురు తగలదూ! తన తండ్రి ఒక్క ఆడపిల్ల పెళ్ళిజేయడానికే ఇంత కష్టపడుతున్నప్పుడు...తను పెళ్ళయ్యాక తన మామగారు తన ఆడపడుచులిద్దరి పెళ్ళిళ్ళు చేయడానికి ఎంత కష్టపడాలి' అనుకుంది నిర్మల.

(తరువాయి 15వ పుటలో)

RATNAMS' N-OIL
(స్త్రీ పురుషులకు మాత్రమే)
అంగవరసుల బలహీనత చెంది చిన్న దైనచో తిరిగ యథాప్రకారము అయి పూర్తి సౌఖ్యమనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతిగల స్పెషలు రకము అర్జంటు గుణమునకు రూ. 25 లు, చిన్నసీసా రూ 10-లు. పోష్టుఖర్చులు రూ. 2-లు పైగా పంపాలి.
డా॥ రత్నం సన్స్ (Estd 1904)
మలకపేట బిల్డింగ్సు, అజంపూరా మార్కెట్ వద్ద, హైదరాబాద్-3
(ఆంధ్రప్రదేశ్)

( 12వ పుట తరువాయి )

"పోనీ నిరూ! మనం డాక్టర్లమయ్యాక సంపాదించి కూడబెట్టి అప్పుడే పెళ్ళాడుదాము... ఏదీ ఇంకొక్క ఏడాదిలో మనము డాక్టర్లము కాము" అన్నాడు గోపాల్ దేవ్.

"మరే! మీరు చెప్పింది వినడానికి బాగానేవుంది కానీ అప్పటికి- అంటే మనము పెళ్ళాడేనాటికి మనము ముసిలాళ్ళ మైపోతామేమో" అంది నిర్మల నవ్వుతూ.

నిజానికి తామిద్దరు ఎన్నేళ్ళు సంపాదించి కూడ బెడితే పది, పదిహేను వేల రూపాయలౌతాయి! అందునా అలా కూడబెట్టడం జరుగుతుందా... మధ్యలో ఏదైనా అవాంతరమొస్తే...అసలు ఆసమయానికి అతని చెల్లెళ్ళవయసులు కూడ పెరిగిపోవూ? గోపాల్ దేవ్ తెల్లమొహం వేశాడు.

చివరికి డబ్బు సంపాదించడానికి ఇంకోమార్గం ఆలోచించుకుంది.

"పోనీ నేను పోటీకి కథలు, నవలలు వ్రాసి డబ్బు సంపాదిస్తాను. నా తెలుగు పర్వాలేదుగా!"

ఆహో! దిగి వచ్చారు ప్రఖ్యాత రచయిత శ్రీ శ్రీ గోపాల్ దేవ్! ముప్పాళ్ళ రంగనాయకమ్మ ఎవరంటే తెలీదనే మనుష్యులున్న ఈ తెలుగు దేశంలో మీ పేరు ఎవరు గుర్తు పెట్టుకుంటారండీ! ఐనా ఈ ఆంధ్రదేశంలో కథలు, నవలలు వ్రాసే వా రుతక్కువయ్యారా? రోజుకిద్దరు చొప్పున ప్రతి సందులోను కథారచయిత(త్రు)లు వెలుస్తున్న ఈకాలంలో మీ కథల నెవరు అచ్చు వేసుకుంటారండీ! పోనీవేసుకున్నా వందలకు వందలు ఇచ్చేస్తారా? కథ పడ్డ ఏ రెణ్ణెళ్ళకో ఓ ఐదో పదో స్తు—ంతగా...

అటువంటి ఎన్ని ఐదులు, పదులు వుంటే పదిహేను వేల రూపాయలౌతాయి? ఎప్పటికౌతాయి? అంది నిర్మల.

గోపాల్ దేవ్ బిక్క మొహం వేశాడు|

కొంతసేపయ్యాక అతనికి యింకో ఆలోచనతట్టింది...

"పోనీ మనం చెరోలాటరీ టిక్కెట్టు కొందాము... మనదృష్టముంటే చెరో పదివేలో — లక్షో వస్తుంది." అన్నాడు,

నిర్మల నవ్వాపుకోలేకపోయింది

"అదేమిటండీ మీరు మరీ ఇలా ఆలోచిస్తారు! ఇది ఒక ఎం. బి. బి యస్. ఫైనలియర్ స్టూడెంటుకు గావలసిన ఆలోచనలేనా...గాలిలో దీపంబెట్టి దేవా నీవే ఈదీపాన్ని కాపాడు అంటే ఆదీపముఆరిపోకుండా వుంటుందా! ఇంతకీమన వివాహము ఆ లాటరీ డబ్బుమీద ఆధారపడిందంటారు అంతేనా? ఒక వేళ్ళ మనకు రాక పోతే...

గోపాల్ దేవ్ ప్రాధేయపడ్డాడు "అలా తీసేయకు నీరూ! ఏ పుట్టలో ఏ పాముందో —ఏ ఆఫీసులో ఏఉద్యోగము ఖాళీగావుందో—ఎవరికి తెలుసు?

మనకు లాటరీలో డబ్బురాకూడదా... మనంపెళ్ళాడకూడదా? వస్తేమూడు మనము శాశ్వతంగా ఒకటైపోవటమే గాక చెల్లెళ్ళకు కూడ ఘనంగాపెళ్ళిచేసేయగలను.

పద—ఇప్పుడే పోయి అలా ఓ రెండు లాటరీ టిక్కెట్లు కొందాము అంటూ నిర్మలతో సహా నడిచి పోయి రెండులాటరీటిక్కెట్లు కొన్నాడు గోపాల్ దేవ్,

బ్రూకాఫీ సువాసనలు గదిలోకి రాగానే వ్రాస్తున్నకథనుఅపి తలెత్తి చూశాను బ్రూకాఫీ వున్న కప్పుతో నిలబడి వుంది అనూరాధ!

"ఇదిగో ఈబ్రూకాఫీ తాగండి— మంచి హుషారుగా వుంటుంది.

ఇంతకీ మీరు 'చుక్కా'నికి' వ్రాస్తున్నకథఎంతవరకువచ్చింది. మీరు కాఫీ త్రాగుతూండండి. నేను చదివి ఇచ్చేస్తాను. అంది అనూరాధ.

నేను బ్రూకాఫీత్రాగడం—అనూరాధ నా'కథ'ను చదవడము ఒకేసారి జరిగాయి.

"ఇంతకు ఈ కథను ఎలాముగిస్తారు" అడిగింది. అనూరాధ.

అప్పుడునేను "పాఠకులనుసాధారణముగా దుఃఖాంతాలైన కథలే బాగాఆకర్షిస్తాయి అనూ! అందుకే ఈ కథను దుఃఖాంతము చేస్తాను. వారికి లాటరీలో డబ్బు రాలేదనీ గోపాల్ దేవ్ తండ్రి బలవంతంమీద- చెల్లెళ్ళ శ్రేయస్సుకోరి తనప్రేమను చంపుకుని పదిహేను వేలరూపాయల కట్నంగా ఇవ్వ సిద్ధపడిన ఓ 'అరవింద' మెళ్ళో మూడుముళ్ళు వేశాడనీ— ఆదేసమయానికి జీవితేచ్ఛ నశించిన నిర్మల ఆత్మహత్య చేసుకుందని రాసేస్తాను అన్నాను. ఆవేశంగా!

అనూరాధది చాలసున్నితమైన మనస్సు. అందుకే జాలిగా, ప్లీజ్ అలావ్రాసి అందర్నీ ఏడిపించకండీ నేను భరించలేను. 'వారికి లాటరీలో ముప్పైవేలరూపాయలొచ్చాయ'ని వ్రాయండీ" అంది.

అలావస్తే నా'గీత' ఆత్మహత్మ చేసి కునేదే కాదు..."

అని చటుక్కున నాలిక కొరుక్కున్నాను.

అనూరాధ తెల్లబోయింది!!!

* * *